నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- మెనూ పాటించకుంటే చర్యలు తప్పవు
- కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం నల్లగొండ బోయవాడ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. 6, 7వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న చదువు, భోజనం, అల్పాహారం, ఇతర సౌకర్యాలను తెలుసుకున్నారు. అల్పాహారాన్ని తక్కువగా ఇస్తున్నారని, దోమల సమస్య, దుప్పట్ల కొరత ఉందని, నోట్ బుక్కులు, యూనిఫాం కావాలని విద్యార్థులు కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ మెనూ ప్రకారం కాకుండా తగ్గించి భోజనం పెడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు కోరిన సౌకర్యాలను పది రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల వంటగదిని తనిఖీ చేసి ఆహార పదార్థాలను పరిశీలించారు. పాఠశాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, విద్యార్థులు దోమలబారిన పడకుండా తలుపులు, కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్ మరమ్మతు చేయించిన తర్వాత కలర్ వేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ అరుంధతి, ఇన్‌చార్జి స్పెషలాఫీసర్ ప్రభాకర్ పాల్గొన్నారు.


ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న కలెక్టర్


టాయ్‌లెట్స్ తనిఖీ చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

గంజాయి తాగి పట్టుబడిన యువతకు కౌన్సిలింగ్

నల్లగొండ క్రైం: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మానసిక వైద్యుడు అనిల్ సూచించారు. గంజాయి తాగి పోలీసులకు పట్టుబడిన 61 మంది యువకులకు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి శరీరంలోని అన్ని అవయాలపై ప్రభావం చూపుతుందన్నారు. సమావేశంలో సీఐ రాజశేఖర్ రెడ్డి, ఏఆర్ ఎస్ఐ కాంతారావు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

కట్టంగూర్ : సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కట్టంగూర్ పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. డెలివరీ కేసులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువ సంఖ్యలో తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫీవర్ కేసులపై శ్రద్ధ వహించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదన్నారు. సిబ్బంది హాజరు పట్టిక, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆయన వెంట వైద్యాధికారి శ్వేత, సీహెచ్‌ఓ నర్సింహారావు, శ్యాంసుందర్, అలివేలు మంగ, ఉపేంద్ర, నరేందర్‌రెడ్డి, రాజమ్మ, ఫార్మసిస్ట్ శేఖర్ తదితరులున్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

ఘనంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం


బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ ఉపేందర్

రామగిరి(నల్లగొండ): విద్యార్థులు చదువుతోపాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ సూచించారు. మంగళవారం కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సమాజ సేవలో ముందుండాలన్నారు. విద్యార్థులకు శ్రమ విలువను తెలియజేయడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ డే సందర్భంగా నిర్వహించిన పాటలు, వక్తృత్వం, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పరంగి రవికుమార్, డాక్టర్ సురేష్ బాబు, పరీక్షల నియంత్రణాధికారి బి.నాగరాజు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ వెంకటరెడ్డి, ఎస్.కోటయ్య, శివరాణి, మల్లేశం, అనిల్ కుమార్ బొజ్జ, ఎమ్.సావిత్రి, పీఆర్‌ఓ డాక్టర్ వెల్దండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత


మృతదేహాన్ని అప్పగిస్తున్న సోమయ్య తదితరులు

నల్లగొండ: డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మునగాల సోమయ్య తల్లి రాములమ్మ (88) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం కుటుంబ సభ్యులు ఆమె మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించారు. సంప్రదాయాలకు భిన్నంగా మృతదేహాన్ని కళాశాలకు అప్పగించారని విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య తెలిపారు. అప్పగించిన వారిలో ఆర్. విజయ్‌కుమార్, కస్తూరి ప్రభాకర్, రామయ్య, భిక్షమయ్య, ఖుర్షిద్‌మియా, కాశయ్య, చీర పంకజ్‌యాదవ్, పి.వెంకులు, మేఘరాజు, పందుల సైదులు, ఏడుకొండలు, యోగానందం, హరికృష్ణ, కిరణ్మయి ఉన్నారు.

సంక్షోభంలో పవర్‌లూమ్ పరిశ్రమ

నల్లగొండ టౌన్: పవర్‌లూమ్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సలీం కోరారు. మంగళవారం నల్లగొండలోని పద్మానగర్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నేసిన వస్త్రాలు అమ్ముడుపోక పవర్ లూమ్ పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుందన్నారు. అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. సమావేశంలో దండెంపల్లి సత్తయ్య, గంజి నాగరాజు, ఎస్ కె జానీ,పెండెం రాములు, మేడిపల్లి సత్తయ్య, పోట్లబత్తుల దశరథ, పెండెం బుచ్చి రాములు, దేవులపల్లి గిరిబాబు, దొమ్మటి యాదగిరి, వీరయ్య పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సలీం

జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

చండూరు : జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు అవుతున్నా నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించి పనులు పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జెర్రిపోతుల ధనుంజయగౌడ్, చిట్టి మల్ల లింగయ్య, వెంకటేశం, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, బల్లెం స్వామి, ఈరటి వెంకన్న, లింగస్వామి, సైదులు, స్వామి, లక్ష్మమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.

ఆస్పత్రి ఎదుట పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

నల్లగొండ టౌన్: వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం పూట గడవడం కష్టంగా ఉందని వాపోయారు. కార్మికులు ఆందోళనకు దిగడంతో మున్సిపాలిటీలో పని చేస్తున్న సిబ్బంది వెళ్లి ఆస్పత్రిలో పారిశుద్ధ్య పనులు చేపట్టి చెత్తను తొలగించారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని ఆస్పత్రి సూపరింటెండెంట్ హామీ ఇవ్వడంతో పారిశుద్ధ్య కార్మికులు ధర్నా విరమించారు.


ఆస్పత్రిలో ధర్నా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నార్కట్‌పల్లి : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కామినేని మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా.రంగారావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో కామినేని మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై గర్భిణులకు, బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఓడీ మారుతీశర్మ, వైద్యులు అశోక్‌దేవ్, మోహిత్, కీర్తిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్‌రెడ్డి, పరిపాటి గోపాల్, అనూష, స్వాతి, మేరీ, హెచ్‌ఎం హిమజ, గడ్డం రమేష్, నాగేష్, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు రక్తహీనత పరీక్షలు

మర్రిగూడ : మండలంలోని ఖుదాబాక్షపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణమాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు ముమ్మడి యశోద, శ్రీలతలు మాట్లాడుతూ కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా చిరుధాన్యాలు, పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు ఆహారంగా తీసుకోవాలన్నారు. అనంతరం వైద్య సిబ్బంది విద్యార్థినిలకు రక్త హీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమాతులసి, ఉపాధ్యాయులు ఏఎన్‌ఎంలు సునీత, కలమ్మ, అంగన్‌వాడీ టీచర్లు విఘ్నేశ్వరి, విజయలక్ష్మి, సుగుణ పాల్గొన్నారు.

నల్లగొండలో మొబైల్ షాపుల బంద్, ధర్నా

రామగిరి (నల్లగొండ): రాష్ట్ర వ్యాప్తంగా మార్వాడి మొబైల్ షాపుల యాజమానుల దౌర్జన్యాలకు నిరసనగా మొబైల్ షాప్ యూనియన్ పిలుపు మేరకు నల్లగొండలో మంగళవారం యజమానులు దుకాణాలు మూసివేసి ధర్నా చేశారు. అనంతరం క్లాక్ టవర్ నుంచి ర్యాలీ నిర్వహించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి విన్నవించారు కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, మురళి, భాస్కర్, సునీతరాజు, సంతోష్, శ్రీధర్‌రెడ్డి, ఖలీల్‌పాష, విఘ్నేశ్వర్‌రెడ్డి, రాంరెడ్డి, స్వామి పాల్గొన్నారు.


మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి విన్నవిస్తున్న మొబైల్ షాపు యజమానులు

బాధిత కుటుంబాలకు స్నేహితుల ఆర్థిక చేయూత

శాలిగౌరారం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని తుడిమిడి గ్రామానికి చెందిన బండారు సత్యనారాయణ కుటుంబానికి అతని 2006-07 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు మంగళవారం రూ.52 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన తొట్ల జలేందర్‌కు రూ. 16,500లు నగదును అందజేశారు. కార్యక్రమంలో చెవుగాని అశోక్, నిమ్మల నరేశ్, తాందారు శ్రీకాంత్, బండపల్లి నరేశ్, నోముల భగత్, పులిపంపుల సాయిబాబు, వనజ, దివ్య, విజయలక్ష్మి, జ్యోతి, ప్రభావతి, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

కట్టంగూర్ : మండలంలోని కల్మెర గ్రామం నుంచి షాపల్లి వరకు గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని పరడ గ్రామంలో జరిగిన సీపీఎం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ఆగిపోయిన నల్లగొండ నుంచి నక్కలపల్లి వరకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరారు. అనంతరం సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శిగా కాసర్ల భిక్షంరెడ్డి, సహాయ కార్యదర్శిగా దండెంపల్లి నర్సింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, అనంతరామశర్మకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, కొండూరి సత్తయ్య, లింగయ్య, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

స్పోర్ట్స్ మీట్





నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో మంగళవారం 27వ ఆలిండియా జోనల్ లెవెల్ ఫారెస్టు స్పోర్ట్స్ మీట్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న యాదాద్రి జోనల్ అధికారి శ్రీవాణి దోక్రా, పరుగు పందెంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

ఎమ్మెల్యేకు కొరటికల్ గ్రామస్తుల కృతజ్ఞతలు

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామ అభివృద్ధితో పాటు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. నిధుల లేమి కారణంగా నూతన సబ్‌స్టేషన్ పనులు ప్రారంభం కావడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అందుకు అవసరమైన రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారని గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో మందుల బీరప్ప, దండు లింగస్వామి, ఆరకంటి పాపయ్య, బొడ్డుపల్లి వెంకన్న, మందుల స్వామి, మురారిశెట్టి యాదయ్య, చిలకరాజు నర్సింహ, యాదగిరి, అంజయ్య, ఓర్సు వెంకన్న ఉన్నారు.


ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొరటికల్ గ్రామస్తులు

పుస్తకం బహూకరణ

నోబుల్ బహుమతి గెలుచుకున్న 'థింకింగ్ ఫాస్ట్ అండ్ స్లో' అనే పుస్తకాని మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మందుల బీరప్ప మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బహూకరించారు.

ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన

కేతేపల్లి: మారుతున్న కాలనుగుణంగా వరిసాగులో రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించాలని భారతీయ వరి పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ టెక్నికల్ ఆఫీసర్ టి.వెంకటయ్య సూచించారు. మంగళవారం కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామంలో భారతీయ వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో వెదజల్లే పద్ధతిలో వరిసాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సమస్య, కూలీల కొరత, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు భారీగా పెరిగిన నేటి పరిస్థితుల్లో సాగు ఖర్చులు తగ్గించి, లాభాలు ఆర్జించేందుకు రైతులు విత్తే వరిసాగుపై దృష్టి సారించాలన్నారు. అనంతరం డ్రోన్ల ద్వారా క్రిమి సంహారక మందును పిచికారీ చేసే విధానాన్ని రైతులకు ప్రదర్శన ద్వారా చూపించారు. కార్యక్రమంలో సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, ఏవో బి.పురుషోత్తం, ఏఈఓ నాగరాజు, డ్రోన్ ఆపరేటర్ సతీష్, రైతులు బయ్య రాంచంద్రు, సుధాకర్‌రెడ్డి, జాన్‌రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


బొప్పారం గ్రామంలో వెదజల్లే పద్ధతిలో వరిసాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సీనియర్ న్యాయవాది మృతికి ఐలు సంతాపం

రామగిరి(నల్లగొండ): సీనియర్ న్యాయవాది, ఐలు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడిగె లక్ష్మయ్య మృతికి ఐలు నల్లగొండ జిల్లా కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. రామన్నపేట మండలం శోభనాద్రిపురంలో లక్ష్మయ్య మృతదేహాన్ని మంగళవారం న్యాయవాదులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి అనంతుల శంకరయ్య మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులు, సమస్యల సాధనకు లక్ష్మయ్య పోరాడరని గుర్తుచేశారు. ఆయన మృతి ఐలుకు తీరని లోటన్నారు. ఆయన మృతదేహాన్ని ఎయిమ్స్ అప్పగించడం గొప్ప నిర్ణయమన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాజి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.


శోభనాద్రిపురంలో లక్ష్మయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

బీజేపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు


బీజేపీ సభ్యత్వాన్ని అందచేస్తున్న వీరేందర్‌గౌడ్

మర్రిగూడ : బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జి వీరేందర్‌గౌడ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఆరు నెలలకొకసారి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి బూత్‌లో ప్రతి ఒక్క కార్యకర్త వంద సభ్యత్వాలను నమోదు చేయాలని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యాస అమరేందర్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, సోమ నరసింహ, జనార్దన్‌రెడ్డి, బోయపల్లి రాజుగౌడ్, యాస అశోక్‌రెడ్డి, యాదగిరి, గ్యార రామలింగం, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

శాలిగౌరారంలో భారీ వర్షం

శాలిగౌరారం: మండలంలో మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు భారీ వర్షం కురిసింది. 83.5 మిల్లీమీటర్ల(8.3సెంటీమీటర్లు) వర్షపాతం నమోదైనట్లు మండల సహాయ గణాంక అధికారి(ఏఎస్‌ఓ) రామదాసు తెలిపారు. వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయం అయ్యాయి. కంకిదశలో ఉన్న వరిచేలు, కాయదశలో ఉన్న పత్తిచేలు నేలవాలాయి. లోతట్టు ప్రాంతాల్లోని పంటపొలాల మీదుగా వరదనీరు ప్రవహిస్తుండటంతో వరి, పత్తిపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.


శాలిగౌరారంలో నేలవాలిన వరిచేను

హోంగార్డు కుటుంబానికి డీసీఎంఎస్ చైర్మన్ పరామర్శ

తిప్పర్తి : మండల కేంద్రానికి చెందిన జానయ్య కేతేపల్లి పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందాడు. మంగళవారం స్వగ్రామంలో ఆయన మృతదేహాన్ని డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట బద్దం సుధీర్, సందీప్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శేఖర్ ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

శాలిగౌరారం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మాధారంకలాన్ మాజీ ఎంపీటీసీ నోముల జనార్దన్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని నకిరేకల్-గురుజాల ప్రధాన రోడ్డు వెంట శాలిగౌరారం బస్టాప్ వద్ద కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింత ధనుంజయ్య, జోగు శ్రీనివాసులు, వడ్లకొండ పరమేశ్, జీడికల్లు, బుడిగె శ్రీనివాసులు, రాజు,యల్లయ్య,లక్ష్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు కృషి

నార్కట్‌పల్లి : ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఇస్మాయిల్ కోరారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం మండలకేంద్రంలోని అద్దంకి, విజయవాడ హైవేపై ప్లాస్టిక్ వస్తువులు, చెత్తను తొలగించి ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి ప్రవీణ్, ఆసరా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ, సంజీవప్రకాశ్, కొండా నాయక్, వెంకటేష్, కమర్, సుల్తానా, యామిని, అస్మ, తేజస్విని, వెంకటేశ్వర్లు, సంతోషిరాణి తదితరులు ఉన్నారు.


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

క్లుప్తంగా

మీడియా ప్రతినిధులకు 26న వర్క్‌షాప్

నల్లగొండ : కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా మీడియా ప్రతినిధులకు సైబర్ సెక్యూరిటీ, విజయగాథలు, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ అంశాలపై ఈనెల 26న వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ జిల్లా ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి జి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నల్లగొండలోని అంబేద్కర్ భవన్‌లో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీడియా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంతో పాటు జాతీయ పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 26 నుంచి 28 వరకు ఫొటో ప్రదర్శన నిర్వహిస్తామని పేర్కొన్నారు.

కంపెనీ సెక్రటరీ కోర్సులకు ఉజ్వల భవిష్యత్తు


మాట్లాడుతున్న శ్రీచరణ్

రామగిరి(నల్లగొండ) : కంపెనీ సెక్రటరీ కోర్సుకు ఉజ్వల భవిష్యత్తు ఉందని చాప్టర్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఇన్‌చార్జి శ్రీచరణ్ అన్నారు. కంపెనీ సెక్రటరీ కోర్సులపై మంగళవారం నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మంజుల, కామర్స్ ఇన్‌చార్జి డాక్టర్ కె.సాలయ్య, అధ్యాపకులు డాక్టర్ జి.అమరావతి, డాక్టర్ ఎస్.రాజు, డాక్టర్ జి.శైలజ, ఎన్.నగేష్, డాక్టర్ కె.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

తిప్పర్తి : ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి సూచించారు. మంగళవారం తిప్పర్తి మండలంలోని తానేదార్‌పల్లి గ్రామాన్ని ఆమె సందర్శించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, డంపింగ్ యార్డు, శ్మశానవాటికను ఆమె పరిశీలించారు. చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. ఆమె వెంట ఎంపీడీఓ వెంటేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ జానయ్య ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న గ్రామస్తులు

చండూరు : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పోలే రమాశంకర్ (25) కుటుంబానికి ఆ గ్రామ యువకులు, పెద్దలు సమకూర్చిన రూ.34,200లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఇరిగి శివ, చెడుబుద్ది ఊషయ్య, ఉయ్యాల సత్యనారాయణ, పెసర్ల హరీష్, సీత రాజీవ్,పెసర్ల చింతయ్య, పోలే సురేష్, పోలే మహేష్, పోలే నరేష్, చెడుబుద్ది మోహన్ ,ఇరిగి హరికాంత్, ఊరిపక్క శివ, పోలే వంశీ, ఇరిగి శివానందు పాల్గొన్నారు.

ట్యాంకును కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామంలో తాగునీటి ట్యాంకును జేసీబీతో కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అధికారులను కోరారు. వట్టిమర్తి గ్రామంలో ధ్వంసం చేసిన తాగునీటి ట్యాంకును మంగళవారం వారు పరిశీలించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బూరుగు విజయ్‌కుమార్, బూరుగు శ్రీను, నర్రా భిక్షం రెడ్డి, నరేందర్‌రెడ్డి, బూరుగు వెంకన్న, భాస్కర్, గోపి, అంజయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

రెగ్యులర్ సర్వేయర్‌ను నియమించాలని వినతి

చండూరు : మునుగోడు మండలానికి రెగ్యులర్ సర్వేయర్‌ను నియమించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాసాల వెంకట్‌రెడ్డి మంగళవారం చండూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యానికి వినతిపత్రం అందజేశారు. మునుగోడు మండలానికి రెగ్యులర్ సర్వేయర్ లేకపోవడంతో చండూరు మండల సర్వేయర్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భూ సమస్యలు పెండింగ్‌లో ఉంటున్నాయని తెలిపారు.

ఉపాధి కల్పనలో విఫలం

శాలిగౌరారం: నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలమయ్యిందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ అన్నారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బట్ట సైదులు, సాయికుమార్, చలకాని కుమార్, చింత ప్రసాద్, అరవింద్ పాల్గొన్నారు.